ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం

15,950 మంది విద్యార్థులు హాజరు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు రెండో రోజు సోమవారం కూడా కొనసాగాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్, జనరల్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ పరీక్షకు 16,452 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 15,950 మంది విద్యార్థులు హాజరయ్యారు. సుమారు 502 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 96.9 శాతం హాజరు నమోదైంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో రెండో రోజు పరీక్షలు జరిగాయని డిఐఇఒ ఎ.నాగేశ్వరరావు తెలిపారు.

బ్యాలెట్లను కట్టలు కడుతున్న సిబ్బంది

కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి, జెసి ధాత్రిరెడ్డి

సర్వత్రా ఉత్కంఠ

- కొనసాగుతున్న పట్టభద్రుల ఓట్ల లెక్కింపు
- రాత్రి 8 గంటలకు 50 ఓట్ల చొప్పున కట్టలు కట్టడం పూర్తి
- పోలైన పోస్టల్ ఓట్లు 243లో 201 చెల్లుబాటు
- మొదటిరౌండ్ నుంచి ఆధిక్యంలో రాజశేఖరం
- తెల్లవారుజామున 5 గంటలకు 3 రౌండ్లలో 32 వేలకుపైగా మెజార్టీ

స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి బ్యాలెట్ బాక్సులు తీసుకొస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, అర్బన్

తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ రేపుతోంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ మందకొడిగా సాగడంతో టిడిపి, పిడిఎఫ్ నేతలు, కార్యకర్తల్లో టెన్షన్ నెలకొంది. సోమవారం ఉదయం ఏడు గంటలకు సిఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లను తెరిచారు. బ్యాలెట్ బాక్స్‌లను కౌంటింగ్ గదిలోకి చేర్చి ఉదయం ఎనిమిది గంటలకు లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. మొత్తం 28 టేబుల్స్ ఏర్పాటు చేయగా ప్రతి రౌండ్‌లోనూ 10 నుంచి 13 వేల ఓట్లకు సంబంధించి కట్టలు కట్టడం ప్రారంభించారు. చెల్లుబాటు, చెల్లుబాటు కానివాటితో సంబంధం లేకుండా 50 ఓట్ల చొప్పున కట్టలుగా కట్టారు. పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం 35 మంది అభ్యర్థులు బరిలో ఉండగా 2,18,902 ఓట్లు పోలయ్యాయి. ఉదయం ఎనిమిది గంటలకు మొదలుపెట్టిన కట్టలు కట్టే ప్రక్రియ రాత్రికి 17 రౌండ్లలో పూర్తయ్యింది. ఆ తర్వాత ప్రాధాన్యతా ఓట్ల క్రమంలో లెక్కింపు ప్రక్రియను అధికారులు చేపట్టారు. మంగళవారం సాయంత్రానికి పూర్తిస్థాయిలో లెక్కింపు పూర్తయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో మూడు షిఫ్టులుగా మొత్తం 700 మంది సిబ్బంది పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, డిఆర్‌ఒ విశ్వేశ్వరరావు, ఇతర జిల్లా అధికారులు నిరంతరం కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. సిఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ మొత్తంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతిఒక్కరినీ తనిఖీ చేసి పాసులు ఉన్నవారిని మాత్రమే లోపలికి పంపించారు.

కృష్ణా, గుంటూరు స్థానంలో వేగంగా.. ఇక్కడ ఆలస్యంగా..★★★

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు జరిగాయి. అక్కడ సైతం సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు మొదలైంది. అక్కడ 25 మంది అభ్యర్థులు బరిలో ఉండగా దాదాపు 3.40 లక్షల ఓట్లు పోలయ్యాయి. అక్కడ ఓట్ల లెక్కింపు వేగంగా జరగడంతో సాయంత్రం ఐదు గంటల నుంచి రౌండ్లవారీగా ఫలితాలు ప్రకటించడం ప్రారంభమైంది. ఇక్కడ మాత్రం కట్టలు కట్టడానికే దాదాపు 12 గంటల సమయం పట్టింది. దీంతో అక్కడ వేగంగా జరగడానికి, ఇక్కడ ఆలస్యం జరగడానికి కారణాలు ఏమిటని ప్రశ్నలు అందరినీ తొలిచేశాయి. కౌంటింగ్ ప్రక్రియ మందకొడిగా సాగుతుందనే విమర్శలు వెల్లువెత్తాయి. రాత్రి ఎనిమిది గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవ్వడంతో ఏజెంట్లు, అభ్యర్థులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం 28 టేబుల్స్ ఉండగా ప్రతి రౌండ్‌కూ టేబుల్‌కు వెయ్యి చొప్పున 28 వేల ఓట్లు లెక్కించనున్నారు. మొత్తం ఎనిమిది రౌండ్లలో పూర్తిస్థాయి ఫలితం వెలువడనున్నట్లు అధికారులు చెబుతున్నారు. పూర్తిస్థాయి ఫలితం వచ్చేటప్పటికి సమయం ఎక్కువ పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

పోస్టల్ ఓట్లు 201 చెల్లుబాటు★★★

పోస్టల్ ఓట్లకు సంబంధించి 408 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 243 మందే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 201 ఓట్లు చెల్లుబాటయ్యాయి. 42 ఓట్లు చెల్లుబాటు కానివిగా తేల్చారు. ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌లో దాదాపు 27 వేల మంది ఉద్యోగులు, మూడు వేలకు మందికిపైగా పోలీసులు పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాల్సి ఉంది. అయితే కేవలం 243 మందే ఓటు హక్కు వినియోగించుకోవడం చర్చనీయాంశమైంది.

స్ట్రాంగ్‌రూమ్ తెరుస్తున్న సిబ్బంది

కౌంటింగ్ హాల్లో అభ్యర్థుల తరపు ఏజెంట్లు

బ్యాలెట్ బాక్సులు ఓపెన్ చేసి బ్యాలెట్లు తీస్తున్న సిబ్బంది

కౌంటింగ్ హాలులో పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు

టిడిపి, పిడిఎఫ్ నేతల్లో ఉత్కంఠ.★★★

గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో టిడిపి, పిడిఎఫ్ నేతల్లో ఉత్కంఠ నెలకొంది. గెలుపుపై ఎవరి అంచనాలు వారు వేస్తున్నారు. ఎవరికివారు గెలుపుపై ధీమాగా ఉన్నారు. తొలి రెండు, మూడు రౌండ్లలో ఫలితాన్ని బట్టి ఎవరు గెలుస్తారనేది అంచనాకు వచ్చే అవకాశం ఉంది. టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు కౌంటింగ్ హాలులోనే ఉన్నారు.

మొదటి రౌండ్ నుంచి ఆధిక్యం

టిడిపి అభ్యర్థి రాజశేఖరం మొదటి రౌండ్ నుంచి ఆధిక్యంలో ఉన్నారు. మొదటి రౌండ్‌లో సమీప ప్రత్యర్థి పిడిఎఫ్ అభ్యర్థిపై 10,688 ఓట్ల మెజార్టీ సాధించగా, రెండో రౌండ్‌లో 10,791 ఓట్ల మెజార్టీ సాధించారు. మూడో రౌండ్ పూర్తయ్యేసరికి 32 వేలకుపైగా ఆధిక్యంలో టిడిపి అభ్యర్థి 32 వేలకుపైగా మెజార్టీ సాధించడం విశేషం. కట్టలు కట్టడం ఆలస్యమైనా లెక్కింపు చురుగ్గా సాగుతుండటంతో మంగళవారం సాయంత్రానికి తుది ఫలితం వచ్చే అవకాశం ఉంది.

8న మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలో ఈనెల 8న నిర్వహించబోయే మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ మహిళల పండుగగా పేర్కొనే మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రకాశం చౌక్ నుంచి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకూ సుమారు వెయ్యి మంది వివిధ వర్గాల మహిళలు, విద్యార్థినులతో భారీ ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థినులచే ప్రత్యేక కార్యక్రమాల ఏర్పాటుకు సన్నాహక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల మహిళ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థినులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పీడీ బి.సుజాతారాణి, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్‌ఎస్.వేణుగోపాల్, డిఎంహెచ్‌ఒ బి.భానునాయక్, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఐసిడిఎస్ నోడల్ అధికారి విజయలక్ష్మి, లయన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, వెస్ట్ బెర్రీ డైరెక్టర్ ఎన్.మహేష్ వర్మ, ప్రముఖ సంఘ సేవకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

ఎంఎస్‌ఎంఇ సర్వేకు వ్యాపారులు సహకరించాలి

జెసి రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

ఎంఎస్‌ఎంఇ సర్వే త్వరగా పూర్తి చేసేందుకు చిన్న, మధ్య తరహా పరిశ్రమల వ్యాపారులు అధికారులకు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జెసి రాహుల్ కుమార్‌రెడ్డి ఎంఎస్‌ఎంఇ సర్వేలో భాగంగా భీమవరం బస్టాండ్ 20వ వార్డు మసీదు రోడ్డు గ్యాస్ ట్రేడింగ్ షాపు, కిరాణా జనరల్ స్టోర్స్, టైలరింగ్ షాపులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి సందర్శించి ఎంఎస్‌ఎఇ నమోదుపై ఆరా తీశారు. ఎపి ఎంఎస్‌ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న ఎంఎస్‌ఎంఇ సర్వేకు జిల్లాలోని చిన్న, మధ్య తరహా వ్యాపారులు తమ వద్ద ఉన్న పాన్‌కార్డు, ఆధార్ కార్డు, జిఎస్‌టి, పవర్ బిల్లుతో ఎంఎస్‌ఎంఇ సర్వే నమోదుకు వచ్చిన గ్రామ వార్డు సచివాలయ సిబ్బందికి సహకారం అందించి సర్వే త్వరగా పూర్తయ్యేటట్లు చూడాలని జెసి కోరారు. ఆయన వెంట జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వరరావు, ఐపిఒజెవి సి శ్రీపతిరావు, సిబ్బంది ఉన్నారు.

సునీల్ కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని ధర్నా

ప్రజాశక్తి - భీమవరం టౌన్

దళిత ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్‌పై కక్ష కట్టి సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామని దళిత జెఎసి సంఘాల సభ్యులు తెలిపారు. సోమవారం భీమవరం అంబేద్కర్ సెంటర్ దళిత జెఎసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం దారుణమని దళిత జెఎసి నాయకులు బండి మధు, గంటా సుందర్ కుమార్, కోనా జోసెఫ్, కేసి రాజు అన్నారు. దళిత నాయకులు విమానాలు ఎక్కకూడదా, ఎక్కితే సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు. విల్లింగ్ ఇచ్చిన రెండో రోజు సస్పెండ్ చేయడం దళిత జాతిని అవమానించడమేనని తెలిపారు. రానున్న రోజుల్లో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. దళిత ఐపిఎస్ సునీల్ కుమార్‌పై సస్పెన్షన్‌ను ఎత్తేసి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎ.చిన్నారావు, ఈది రవికుమార్, బేతల కమలాకర్, దర్మద, జి.సందీప్, బి.నాగరాజు, కెవి.రత్నం, వై.జోసెఫ్, బొంగ ఆదాము, పిల్మి శేఖర్, జి.బాల ఏసు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న దళిత జెఎసి సంఘాల నేతలు

త్వరగా రీ సర్వే పూర్తి చేయాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - మొగల్తూరు

రీ సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని ఆర్‌డిఒ దాసి రాజు సూచించారు. కెపి పాలెంనార్త్‌లో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రాంతాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులకు ముందుస్తు సమాచారం అందించి, దస్త్రాల నవీనీకరణ నూరుశాతం కచ్చితంగా ఉండేలా చూడాలని ఆయన సర్వేయర్లను ఆదేశించారు. ఆయన వెంట పలువురు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛందంగా గుర్రపుడెక్క తొలగింపు

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని యర్రంశెట్టివారిపాలెంలో రామన్నపాలెం మెయిన్ కాలువ నుంచి శేషావతారం ఛానల్ వరకూ సుమారు నాలుగు కిలో మీటర్ల మేరకు కాలువ పూడుకపోయి గుర్రపు డెక్క, తూడుతో నిండిపోయింది. దీంతో శివారు పొలాలకు సాగునీరు అందడం లేదు. సోమవారం రైతులు స్వచ్ఛందంగా పంట కాలువలో పూడిక తీత పనులు చేపట్టారు. సుమారు వంద మందితో కాలువ పనులు చేపట్టి సాగునీరు వచ్చేలా బాగు చేసుకున్నారు. ఈ కాలువ శుభ్రం చేయడం వల్ల సుమారు 400 ఎకరాలకు సాగునీరు సరఫరా అవుతుంది. దాళ్వాలో ఎక్కువ నీరు అవసరం. చేలు పొట్టదశలో ఉండడం వల్ల అధికారులు దృష్టి సారించి వరిచేలకు ఎక్కువ నీరు అందేలాగా చూడాలని రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో రైతులు కూనపరెడ్డి సూర్యనారాయణ, తెలగంశెట్టి వాసు, సంజీవరావు, ఎర్రంశెట్టి శ్రీనివాస్, కూనపరెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు.

కాలువలో చెత్త తొలగిస్తున్న రైతులు

రేషన్ లబ్ధిదారులకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

రేషన్ లబ్ధిదారులకు మెరుగైన సర్వీస్‌లు అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం చినమిరం గ్రామంలో 62వ నంబరు రేషన్ షాపును జెసి రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. షాపులో ఉన్న సరుకుల ప్రకారం స్టాకు రిజిస్టరును, కార్డుదారులకు పంపిణీ చేసే రికార్డులను పరిశీలించారు. ఎండియు వాహనంపై సరుకుల వివరాల రేట్ల పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు కార్డుదారుల ఇంటి వద్దకు వెళ్లి మాట్లాడారు. పంపిణీ తీరుపై ఆరా తీసి, ఏయే సరుకులు ఎంత మేర ఇస్తున్నారు, కార్డులో ఎంతమంది సభ్యులు ఉన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా రేషన్ సరుకులు తీసుకుంటున్నారా అడిగి తెలుసుకున్నారు. ఇచ్చే ధరలు, పంపిణీపై కార్డుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంపిణీ విధానంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తేవాలన్నారు. షాపులో ఉన్న స్టాకు పంపిణీ చేసిన సరుకుల వివరాలు రికార్డు ప్రకారం కచ్చితంగా ఉండాలన్నారు. పేద ప్రజలకు అందించే నిత్యావసర సరుకుల్లో ఎటువంటి పొరపాట్లు జరగకూడదన్నారు. క్రమం తప్పకుండా రేషన్ షాపులు, ఎండియు వాహనం సరుకులు పంపిణీపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఆయన వెంట సివిల్ సప్లై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎ.సురేష్, విఆర్‌ఒ శ్రీనివాసు, సిబ్బంది ఉన్నారు.

రేషను షాపును తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన' ద్వారా మత్స్యకారుల సంక్షేమంతోపాటు మత్స్యరంగ సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ అధికారులను కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆదేశించారు. బిజెపి నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మను నూతనంగా ఎన్నికైన ఉమ్మడి జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు మైలా వసంతరావు, పాలకవర్గం సభ్యులు కలిసి జిల్లాలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెరైన్ సైడ్ ఉన్న సంత మార్కెట్‌లో, ఫిష్ మార్కెట్‌లో వసతులు కల్పించాలని, పంచాయతీరాజ్ చెరువుల వేలంలో 10 శాతం పరిమితి దాటకుండా చర్యలు తీసుకోవాలని, వలలు, నావలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు 75 శాతం పెంచాలని, మత్స్యకార సొసైటీ గ్రామాల్లో మత్స్యకార కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, మత్స్యకారుల వాహనాలు ఇచ్చే రాయితీ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి శ్రీనివాస వర్మ జిల్లా మత్స్యశాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రాజా బాలాజీ, డైరెక్టర్లు వూడిమూడి శ్రీనివాస్, బేరం శ్రీరామచంద్రమూర్తి, బెజవాడ నాగరాజు, తిరుమాని సీతామాలక్ష్మి, మోకా ఆంజనేయులు పాల్గొన్నారు.

మానవ రహిత వాహనాల తయారీపై విస్తృత పరిశోధనలు

ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ పి.రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మానవ రహిత వాహనాల తయారీపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ పి.రాజ్యలక్ష్మి తెలిపారు. ఎపి నిట్‌లోని ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో అన్మేన్డ్ ఏరియల్ వెహికల్స్ ఫర్ వైర్ లెస్ కమ్యూనికేషన్ అండ్ రిమోట్ సెన్సింగ్ అంశంపై ఐదు రోజులపాటు నిర్వహించనున్న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను సోమవారం ప్రారంభించారు. డాక్టర్ రాజ్యలక్ష్మి ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ మానవ రహిత వాహనాల్లో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఐఐటి హైదరాబాద్ ఆచార్యులు జివివి.శర్మ మాట్లాడుతూ కృత్రిమ మేధ, మేషన్ లెర్నింగ్, డ్రోన్ టెక్నాలజీ వినియోగం రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. రిమోట్ కంట్రోల్ సాయంతో పనిచేసే సమర్థవంతమైన డ్రోన్లు అందుబాటులోకి వస్తున్నాయని వివరించారు. రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్‌రెడ్డి, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ జి.రవికిరణ్ శాస్త్రి మాట్లాడుతూ నిఘా నేత్రాలుగా డ్రోన్లు అద్భుత పాత్ర పోషిస్తున్నాయని, మనుషులు వెళ్లలేని కొండలు, పర్వతాలు వంటి ప్రాంతాలకు సైతం డ్రోన్లు సులువుగా వెళ్లగలుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ వి.సందీప్, ఆచార్యులు గుర్రాల కిరణ్ కుమార్, డాక్టర్ కార్తికేయ శర్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జివివి.శర్మ

పిచ్చి కుక్క స్వైర విహారం

నలుగురిపై దాడి

ప్రజాశక్తి - వీరవాసరం

పిచ్చి కుక్క స్వైర విహారం చేసి నలుగురిపై దాడి చేసింది. బలుసులగొయ్యి పాలెంలో సోమవారం జరిగిన ఈ సంఘటనతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. కుక్క కాటుకు గురైన వారిలో అందరూ వృద్ధులే కావడం గమనార్హం. జ్ఞానమ్మ, కృష్ణారావు, విగ్నేశ్వరరావు, గోవిందరాజు కుక్కకాటుకు గురయ్యారు. వీరంతా కొణితివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడంతో వారికి అక్కడ వైద్య సిబ్బంది వైద్యం చేశారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో కుక్కలు అధిక సంఖ్యలో సంచరిస్తున్నాయి. వీటిని నియంత్రించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పిచ్చికుక్క దాడిలో గాయపడిన వృద్ధురాలు

అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ

విద్యుత్ శాఖ ఇఇ కె.మధుకుమార్

ప్రజాశక్తి - నరసాపురం

గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఎపి విద్యుత్ నియంత్రణ మండలి 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మార్చి 1 నుంచి జూన్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఎపి సిపిడిసిఎల్ వెబ్‌సైట్‌లో గాని, విద్యుత్ ఉపకేంద్రంలోని అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఒక కిలో వాట్‌కు డెవలప్మెంట్ చార్జీలు రూ.2 వేలు కట్టాలి కానీ ఈ స్కీం కింద వెయ్యి కడితే సరిపోతుంది. సెక్యూరిటీ డిపాజిట్ మార్పు ఉండదు, కిలోవాట్‌కు రూ.200 కట్టాలన్నారు.

అదనపులోడ్ అంటే : గృహ అవసరాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలో వాడే దీపాలు, గృహోపకరణాల వినియోగాన్ని అంచనా వేసి లోడు కిలోవాట్‌లో లెక్కిస్తారు. ఆమేరకు డెవలప్మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేస్తారు. ఉదాహరణకు 1 కిలో వాట్ లోడ్‌తో కనెక్షన్ తీసుకుంటే డెవలప్మెంట్ చార్జెస్ రూ.2 వేల సెక్యూరిటీ డిపాజిట్ రూ.200 చెల్లించాలి. అదే రెండు కిలో వాట్‌కు డెవలప్మెంట్ చార్జెస్ రూ.4 వేలు కట్టాలి. ప్రస్తుతం పెరిగిన వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ, మండల కేంద్రాల్లో కనీసం రెండు కిలోవాట్లు, నగరంలో మూడు కిలోవాట్లు దరఖాస్తు చేసేలా ముందుగానే సంబంధిత ఎఇలు, లైన్‌మెన్లు సూచిస్తారు. ఈ లెక్క ప్రకారం ఆ ప్రాంతంలో విద్యుత్ పరివర్తకాలు ఏర్పాటు చేస్తారు. కాగా ఎక్కువ వినియోగం ఉన్నవారు సైతం తక్కువ అనుమతి తీసుకోవడంతో ఆయా పరివర్తకాలపై లోడు పెరిగి తరచూ ట్రిప్ కావడం లోవోల్టేజ్ సమస్యలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు 50 శాతం రాయితీ ఇస్తున్నారు. డెవలప్మెంట్ చార్జీలు ఒక కిలో వాట్‌కు రూ.1000 కడితే సరిపోతుంది. ఈ సౌకర్యాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని తెలిపారు.

పాత కనెక్షన్లకు ఎంతో ఉపయోగం : కొన్ని సంవత్సరాల క్రితం కనెక్షన్ తీసుకున్న వారికి వినియోగం అప్పటితో పోలిస్తే మూడు, నాలుగింతలు పెరిగి ఉంటుంది. ఈ అదనపు లోడుతో సమస్య నెలకొంటుంది. తనిఖీల సమయంలో అధికలోడు వినియోగిస్తున్నట్లు సిబ్బంది గుర్తిస్తే జరిమానా విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారులు ముందుకొచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించుకునేలా డెవలప్మెంట్ చార్జెస్‌లో 50 శాతం రాయితీ ఇచ్చేలా విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుంది. గృహ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఇఇ మధుకుమార్ సూచించారు.

సర్వేలను నూరు శాతం పూర్తి చేయాలి : ఎంపిడిఒ

తాడేపల్లిగూడెం : ప్రభుత్వం సూచించిన సర్వేలను గ్రామాల్లో త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ ఎం.విశ్వనాథ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి సర్వేలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా సర్వే స్టేటస్ పై రివ్యూ నిర్వహించారు. సర్వేలో వెనుకబడిన గ్రామాలు మార్చి నెలాఖరులోగా నూరు శాతం పూర్తిచేసే విధంగా కృషిచేయాలని సూచించారు. వెనుకబడిన గ్రామాల్లో కార్యదర్శులు శ్రద్ధ వహించి, అన్ని సర్వేల్లో జిల్లాలోనే తాడేపల్లిగూడెం మండలం ముందుండేలా కృషిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌ఛార్జి డిఇ కె.వెంకట్రావు, పిఐఆర్‌డిఇ ఎం.వెంకటేష్, పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాస్, సెక్యూరిటీ డిపాజిట్ ఎఇ రాజా శ్రీనివాస్ పాల్గొన్నారు.

8న జాతీయ లోక్ అదాలత్

భీమవరం టౌన్ : ఈనెల 8న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులు ఎక్కువగా రాజీ చేయుటకు చర్యలు తీసుకోవాలని 3వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఫ్యామిలీ కోర్టు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మి నారాయణ తెలిపారు. సోమవారం ఆయన అధ్యక్షతన పోక్సో కోర్టు హాలులో ప్రిన్సిపల్ జుడిషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ జి.సురేష్ బాబు, 2వ అదనపు జుడిషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ డి.ధనరాజు, జిల్లాపోలీస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్‌జి.జయ సూర్య, పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. క్రిమినల్ కేసులు రాజీకి కక్షిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. దూరంగా ఉన్న కక్షిదారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్, సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో మాంటిస్సోరి విద్యార్థుల సత్తా

పాలకొల్లు రూరల్: లిటిల్ ఛాంప్స్ ఎడ్యు అకాడమీ హైదరాబాద్ వారిచే నవంబర్‌లో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో ఉల్లంపర్రు మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు 10 లోపు 3 స్టేట్ ర్యాంకులు సాధించారని స్కూల్ అడ్మినిస్ట్రేటర్, డైరెక్టర్ మద్దాల వాసు తెలియజేశారు. డి.రాఘవ ఎస్ఎస్ఎల్.శ్రుతి 10వ తరగతి స్టేట్ 3 ర్యాంక్, కె.హిరణ్య 8వ తరగతి స్టేట్ 9వ ర్యాంక్, ఎం.జ్ఞానసాయి 6వ తరగతి స్టేట్ 10వ ర్యాంక్‌లతో పాటు క్యాష్ అవార్డ్స్‌ను కూడా కైవసం చేసుకున్నారని తెలియజేశారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను, ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

విద్యార్థి స్థాయి నుంచే సేవాభావం కలిగి ఉండాలి

తాడేపల్లిగూడెం : విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, సేవాభావం కలిగి ఉండాలని సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్యాంసుందర్ అన్నారు. సోమవారం తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాలలో పిఎం శ్రీ స్కూల్స్‌కు భారత్ స్కౌట్, గైడ్స్ విద్యార్థులను ఎంపిక చేశారు. దీనిలో భాగంగా స్కౌట్స్, గైడ్స్, ఉపాధ్యాయులకు బేసిక్ కోర్స్ స్కౌట్స్ మాస్టర్స్ గైడ్ కెప్టెన్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎపిసి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ జిల్లా నుంచి 24 పాఠశాలలు, ఏలూరు జిల్లా నుంచి 26 పాఠశాలలు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్ కార్యక్రమంలో పాల్గొంటున్నాయన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్ సెక్రటరీ ఉంగరాల నాగేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి వి.హనుమ పాల్గొన్నారు.

చెత్తా చెదారం తొలగింపు

ఉండి: మండలంలోని ఎన్ఆర్‌పి అగ్రహారంలో జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యర్థాల తొలగింపు కార్యక్రమం గ్రామ సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు, గ్రామ కార్యదర్శి జెవిటి నాయుడు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జెవిటి నాయుడు మాట్లాడుతూ ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామం జాతీయ రహదారికి ఆనుకుని ఉండడం కారణంగా రహదారి పక్కన చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకుంటూ ఖాళీ కొబ్బరి బొండాలు, కూరగాయల వ్యర్థాలను రోడ్డు పక్కన వేయడం జరుగుతుందన్నారు. వ్యర్థాల దుర్వాసన రావడం డిపిఒ అరుణ శ్రీ దృష్టికి వెళ్లడంతో, వారు ఆ వ్యర్థాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేయడంతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా తొలగింపు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

రాజేష్‌నాథ్‌పై మహిళా అఘోరీ ఫిర్యాదు

నేరాలు-ఘోరాలు

తణుకు : మహిళల మాన, ప్రాణాలతో ఆడుకుంటున్న రాజేష్‌నాథ్ అఘోరీపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, లేదా చావడానికి చస్తానని మహిళా అఘోరీ నాగసాధు తణుకులో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. పోలీసుల వివరాల ప్రకారం.. తణుకు పట్టణంలో స్థానిక బ్యాంకు కాలనీలో ఉన్న రాజేష్‌నాథ్ అఘోరీ ఇంటి వద్ద మహిళా అఘోరీ నాగసాధు వివిధాలుగా మాట్లాడుతూ సాధువు ముసుగులో ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. మహిళలను తన ఫిర్యాదు చేశారని, రాజేష్‌నాథ్ అఘోరీ మహిళలతో అసభ్యకరమైన చాటింగ్ చేసిన వివరాలు తన దగ్గర ఉన్నాయని వెల్లడించింది. తణుకు టౌన్ పోలీస్‌స్టేషన్‌కు సోమవారం రాజేష్‌నాథ్‌పై ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అఘోరీ ఫిర్యాదును స్వీకరించడానికి పోలీసులు నిరాకరించి, ఉన్నతాధికారులతో చర్చించి ఫిర్యాదు స్వీకరిస్తామని పోలీసులు తెలిపారు. అయితే పోలీసుల తీరుపై అఘోరీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసుల ముందే పక్కనే ఉన్న ఆర్ఓ ప్లాంట్ వద్ద ఒంటిపై తనతో తెచ్చుకున్న పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. పోలీసులు కలుగజేసుకుని అఘోరీకి నచ్చజెప్పారు. అనంతరం పోలీసులు ఫిర్యాదు రాసి ఇవ్వమనగా రాజేష్‌నాథ్‌ పై ఫిర్యాదు రాసి ఇచ్చారని, వాటిని అదిగినందుకు రాజేష్‌నాథ్ తన అనుచరులతో కొద్ది రోజుల క్రితం తనను కొట్టించాడని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాతపూర్వకంగా ఫిర్యాదు రాసి ఇచ్చింది. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

గోదావరిలో దూకి యువతి ఆత్మహత్య

పెనుగొండ : మండలంలోని వెంకట్రామపురం గ్రామానికి చెందిన ఉప్పలపాటి దేవి(23) ఈనెల 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు దొంగరావిపాలెం బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈమె పెనుగొండ ప్రయివేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. ఈక్రమంలో పెనుగొండలో ఒక శుభ కార్యక్రమానికి భోజనానికి వెళ్లాలని ఆమె వరుసకు చిన్నాన్న అయిన కాంతారావు చెప్పగా, ఆమె వెళ్లడానికి నిరాకరించింది. పెద్దగా కేకలు వేసినందన్నారు. ఈ విషయంపై ఆమె సోదరుడు వాసు పెద్దల మీద కేకలు వేయడం ఏంటని మందలించడంతో మనస్తాపం చెంది ఇంటి నుంచి బయటకి వెళ్లిపోయింది. బంధువులు ఆమె కోసం వెతకగా దొంగరావిపాలెం గోదావరిలో మృతదేహం నీటిలో తేలడంతో స్థానికులు గుర్తించి బంధువులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెనుగొండ ఎస్ఐ కె.గంగాధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బొండాడ డ్రెయిన్‌లో మృతదేహం

ఉండి : మండలంలో రోజు వ్యవధిలో రెండో మృతదేహం వెలికితీయడం చర్చనీయాంశంగా మారింది. సోమవారం బొండాడ డ్రెయిన్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. దీనికి సంబంధించి స్థానికులు మాట్లాడుతూ స్థానిక ఇరిగేషన్ కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న డ్రెయిన్‌లో పంట కాలువలో మృతదేహం ఉండగా, రెండు రోజులుగా ఎలాంటి దుర్వాసన వస్తున్నా ఇరిగేషన్ సిబ్బంది తెలియజేసినప్పటికీ వారు నిర్లక్ష్యంగా ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించి ఉండి పోలీసులు అందించిన వివరాల ప్రకారం స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ మహమ్మద్ నసీరుల్లా తన సిబ్బందితో వెళ్లి మృతదేహాం వెలికితీశామని, సుమారు 35 సంవత్సరాలు ఉంటాయని, ఒంటిపై నల్ల రంగు నిక్కర్ ఉందని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆదివారం ఉండి పంట కాలువలో వచ్చిన మృతదేహం శ్రీకాకుళం జిల్లా పాలకొండకు చెందిన వ్యక్తిగా సమాచారం వచ్చిందని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ తెలియజేశారు.

అదృశ్యమైన వివాహిత శవమై..

నరసాపురం: నరసాపురంలో అదృశ్యమైన వివాహిత గోదావరిలో శవమై కనిపించింది. సిఐ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అరుంధతీపేటకు చెందిన కుతికలపూడి కళ(24) ఆదివారం అదృశ్యమైంది. పట్టణంలోని గోదావరి తీరంలో ఉన్న సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించి ఆమె గోదావరిలోకి దిగినట్లు గుర్తించామని తెలిపారు. ఆమె ఆచూకీ కోసం పడవలపై గాలింపు చేపట్టగా సోమవారం బాపు ఘాట్ సమీపంలో శవమై కనిపించిందన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పజెప్పామన్నారు.

బెల్ట్ షాపు నిర్వాహకుని అరెస్ట్

తాడేపల్లిగూడెం : అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఇ.స్వరాజ్య లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడేపల్లిగూడెం ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్, దొరబాబు, సిబ్బందితో కలిసి మండలంలోని పిప్పర గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 15 డ్యూటీపెయిడ్ మద్యం సీసాలను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గణపవరం : మండలంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు అన్ని గ్రామాల్లో టీకాలు వేస్తున్నట్లు గణపవరం పశు వైద్యాధికారి డిఎం.నాయక్ సోమవారం చెప్పారు. ఈనెల 1 నుంచి 26 వరకు అన్ని గ్రామాల్లో ఉన్న పశువులకు టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే చిలకంపాడు, జగన్నాథ్ పురం, పిప్పర గ్రామాల్లో 500 పశువులకు రోగనివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. గణపవరం, ముప్పర్తిపాడు గ్రామాల్లో మంగళవారం పశు వులకు టీకాలు వేయటం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పశు వైద్యశిబిరాలలో రైతులు తమ పశువులను తీసుకువచ్చి టీకాలు వేయించుకోవాలని కోరారు.

మొగల్తూరు : పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశు వైద్యాధికారిణి డాక్టర్ జి.నీలిమ సూచించారు. జాతీయ పశు వ్యాధి నివారణ పథకంలో భాగంగా సోమవారం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 150 పశు వులకు వ్యాధి నివారణ టీకాలు వేశామని నీలిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఉన్నారు.

'ఫెన్సింగ్ వల్ల ఇబ్బంది'

పెనుమంట్ర : మండలంలోని ఆలమూరు ఆయకట్టు పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఐఎంసి ఆయిల్ కంపెనీ బోర్ చుట్టూ వేసిన ఫెన్సింగ్ వల్ల ఇబ్బందిగా ఉందని స్థానిక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో లోగడ ఐఎంసి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ నెలకొల్పిన ఆయిల్ బోర్ చుట్టూ ఫెన్సింగ్ వేయుట వల్ల రైతులకు చెందిన సుమారు మూడు వందల ఎకరాల వ్యవసాయ భూములకు పనుల నిమిత్తం రాకపోకలకు దారి లేకుండా పోతుందని వారు అన్నారు. సోమవారం ఆయిల్ కంపెనీ వారిని రైతులు అందరూ అడిగితే మాకు పెనమంట్ర మండల సర్వేయర్ ఈరకంగా రిపోర్ట్ ఇచ్చారని, ఆ ప్రకారం మేము వెళ్తామని అన్నారు. ఈ ప్రాంతంలో పూర్వం నుంచి ఉన్న దారిని ఆయిల్ కంపెనీ పెన్సింగ్‌తో మూయడం న్యాయం కాదని, రైతు ప్రతినిధులు గుడి మెట్ల శివ శంకర రెడ్డి, కొవ్వూరి భాస్కరరెడ్డి, చెల్లూరి ఆదిమూర్తి ప్రకటనలో వాపోయారు.

మహిళలకు స్క్రీన్ ప్రింటింగ్‌పై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - పాలకొల్లు

స్థానిక శ్రీదాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికార సంక్షేమ శాఖ, ఐక్యుఎసి, కామర్స్ విభాగం ఆధ్వర్యంలో శ్రీగురు శారీ స్క్రీన్ ప్రింటింగ్ పాలకొల్లు వారి సహకారంతో కళాశాల విద్యార్థినులు, గృహిణులకు 2 రోజుల శిక్షణను ప్రిన్సిపల్ డాక్టర్ కోటా భారతి సోమవారం ప్రారంభించారు. దీనిని కళాశాల విద్యార్థినులు, పట్టణ మహిళలందరూ వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. కార్యక్రమ నిర్వాహకులైన మాధవి, జ్యోతిలకు కళాశాల తరఫున అభినందనలు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్, డాక్టర్ మణిమాల, అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం

ఆకివీడు : ఇంటర్ రెండవ సంవత్సరం మొదటిరోజు పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మొదటి పరీక్ష తెలుగు, సంస్కృతం ప్రశాంతంగా ముగిశాయి. ఆకివీడు మొత్తం సుమారు 700 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. అయితే మొత్తం జిల్లాలో తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం కలిపి మొత్తం 14,499 మందికి హాల్ టికెట్లు మంజూరు చేసామని, వారిలో 409 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారని జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. 97.2 శాతం మంది విద్యార్థులు పరీక్షలు రాశారని చెప్పారు. కాగా ఒకేషనల్ పరీక్షలకు గాను 1,451 మందికి హాల్ టికెట్లు మంజూరు కాగా 93 మంది హాజరవ్వలేదని తెలిపారు. ఆకివీడులో సుమారు 99 శాతం విద్యార్థులు హాజరయ్యారు.

ఉండి: మండలంలోని యండగండి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్, చీఫ్ సూపరింటెండెంట్ ఎన్.రమాప్రియ తెలిపారు. సోమవారం కళాశాలలో నిర్వహించిన తెలుగు పరీక్షకు సంబంధించి 146 మంది విద్యార్థులకు గాను 141 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఐదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు రమా ప్రియ తెలిపారు.

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు వారి కోర్టు యందు

I.A. No. 32/2022 In

O.S. No. 5/2022

Between:

1. మేకపుమళ్ల రామలింగ మరియు ...Petitioner

2. సిరంగి దాసయ్య అండ్ అదర్స్ ...Respondent

పై నెంబరు దావాలో ఈ ప్రతివాదికి LRS అయిన R6 సముద్రాల మహేశ్వరి, W/o Late లీలా మహేశ్వరరావు R/o D/N. 8-31/17 R.R పేట, ఏలూరు, ఏలూరు జిల్లా. R7 సముద్రాల రాణేష్ S/o Late లీలా మహేశ్వరరావు R/o D/N. 8-31/17 R.R పేట, ఏలూరు, ఏలూరు జిల్లా.

ప్రతివాదులు అయిన మీరు నోటీసులు అందుకొనక కొరకు పై కోర్టు వారి ఎదుట ది. **18-03-2025 తేదీన ఉదయం 10:30** కు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి మీ అక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల పై నంబరు దావాలో మీ పరోక్షము విచారించబడును.

(పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం)

N.Y.V. ప్రసాద్

N. రాముడు

అడ్వకేట్స్

ఏలూరు

ఏలూరు

ది. 03-03-2025

విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలి

భీమవరం : విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకుని మరింత రాణించాలని జెఎన్‌టియు మాజీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ కెవిఎస్ జి.మురళీకృష్ణ అన్నారు. భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(బైట్) కళాశాల వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు చేసిన వైవిధ్యమైన ప్రదర్శనలు, సంగీతం, నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యతో పాటు సృజనాత్మక దృష్టికోణం కలిగి ఉండాలన్నారు. భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ కోప్పర్తి సురేష్, ఛైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రాయింగ్ అండ్ డెస్పర్ సింగ్ అధికారిగా కిరణ్మయి

గణపవరం : గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ కిరణ్మయి పూర్తిస్థాయి డ్రాయింగ్ అండ్ డెస్పర్ సింగ్ అధికారిగా సోమవారం బాధ్యతలు తీసుకున్నట్లు డాక్టర్ పి.సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పిహెచ్‌సిలో గత నాలుగున్నరేళ్లుగా వైద్య సేవలందిస్తున్నట్లు చెప్పారు. డెస్పర్ సింగ్ అధికారిగా బాధ్యతలు తీసుకోవటం సంతోషించ తగ్గ విషయమని అన్నారు. కిరణ్మయి మాట్లాడుతూ గణపవరం పిహెచ్‌సిని అన్నివిధాలుగా ప్రగతి పథంలో నడిపిస్తానని తెలిపారు. జిల్లా వైద్యాధికారుల సూచన మేరకు ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్ బాబు, హెచ్‌వి సిహెచ్.పద్మజ, వైద్య సిబ్బంది నీరజ పాల్గొన్నారు.

ప్రశాంతికి యువ మహిళ పరిశోధకురాలు అవార్డు

తాడేపల్లిగూడెం: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.ప్రశాంతికి చెన్నైలోని వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా ప్రతిష్టాత్మకమైన సేంద్రియ రసాయన శాస్త్రంలో యంగ్ ఉమెన్ రీసెర్చర్ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ అవార్డు లభించినట్లు యూనివర్సిటీ క్యాంపస్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ టి.అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక ప్రభావ అంతర్జాతీయ ప్రచురణలు, పేటెంట్లు, రచించిన పుస్తకాలతో సహా అసాధారణమైన పరిశోధనా సహకారాలను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ప్రశాంతి తన పరిశోధన, విద్యా ప్రయత్నాలలో చేసిన విశేష కృషిని కొనియాడారు. అధ్యాపకులు తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

పన్నుల వసూళ్లపై సిబ్బంది దృష్టి సారించాలి

నరసాపురం : ఇంటి పన్ను, మంచినీటి కుళాయి పనుల వసుళ్లపై మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య అన్నారు. నరసాపురం పట్టణ పర్యటనలో భాగంగా పలు వార్డులలో విస్తృతంగా పర్యటించి ఆస్తిపన్ను వసూళ్లు, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో ఏ అభివృద్ధి పని చేపట్టాలన్న పన్నుల వసూలు కీలకమని అన్నారు. నూరు శాతం పన్నుల వసూళ్లకు సచివాలయాలలోని వార్డు కార్యదర్శులు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అండర్, అన్ అసెస్మెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వార్డులలో, డ్రెయిన్లలో మురుగుపారుదల లేదని, వెంటనే శుభ్రం చేయించాలని, రోడ్లపై చెత్తలను వెంటనే తొలగించాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. ఆర్ఐ ఎ.నానాజీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలను చదివించాలి

అంగన్వాడీల కొవ్వొత్తుల ర్యాలీ

మొగల్తూరు : ప్రతి కుటుంబంలోని బాలికలను విధిగా చదివించాలని సిడిపిఒ బి.ఊర్మిళ సూచించారు. బాల్యవివాహాలు వద్దు-ఆడపిల్లలను చదివించండి అని కోరుతూ అంగన్వాడీ సిబ్బంది గ్రామంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో సోమవారం రాత్రి బాల్య వివాహాల నిరోధంపై గ్రామంలో అవగాహన ప్రదర్శన చేశారు. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు, బాల్య వివాహాలు అరికట్టాలి అని నినాదాలు చేశారు. పర్యవేక్షకులు పి.విజయ కుమారి, యం.శ్రీదేవి, బి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

పెనుమంట్ర: బాలికల, మహిళల పురోగతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరుతూ అంగన్వాడీ మహిళలు, సామాజిక కార్యకర్తలు కోరారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి బ్రాహ్మణచెర్వు సెంటర్ వరకు అంగన్వాడీ కార్యకర్తలు కొవ్వొత్తి దీపాలు చేతబట్టి ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంకు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ అంగర కృష్ణకుమారి, డిప్యూటీ తహశీల్దార్ టి.ఎలియమ్మ నాయకత్వం వహించారు.

జక్కరం పారిస్ డెలిగేట్‌గా సుందర్ రావు ఎన్నిక

సుందర్ రావును అభినందిస్తున్న సభ్యులు

కాళ్ల : ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చి, పశ్చిమగోదావరి సినడు జక్కరం పారిస్, అనుబంధ సంఘాల డెలిగేట్ ఆల్టర్నేటివ్ డెలిగేట్ ఎన్నిక సోమవారం నిర్వహించారు. జక్కరం పారిస్ హెడ్ క్వార్టర్‌లో సెయింట్ జాన్ లూథరన్ దేవాలయంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో జక్కరం పెదవేట లూథరన్ చర్చికి చెందిన చిలకపాటి సుందర్ రావు డెలిగేట్‌గా, బొండాడ పేటపాలెం సంఘానికి చెందిన దొండపాటి రవిచంద్ర ఆల్టర్నేటివ్ డెలిగేట్‌గా ఎన్నికయ్యారు. చిలకపాటి సుందర్ రావు అత్యధిక మెజారిటీతో గెలిచారు. పాస్టర్ సుందర్‌రావు జక్కరం పారిస్ డెలిగేట్‌గా ఎన్నిక కావడం ఇది మూడోసారి. పాస్టర్ జి.ఆనంద్, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు అందజేత

వీరవాసరం : రాయకుదురులో జీవీలకు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితులకు సోమవారం నిత్యావసర వస్తువులు అందజేశారు. బాధితులు తోట రాంపండు, గన్నవరపు శ్రీకృష్ణ ఇళ్లకు నిప్పంటుకుని ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో సర్వం కోల్పోయారు. వీరికి శేష వంతు సహాయంగా ఎంపిటి వీరవల్లి దుర్గాభవాని చంద్రశేఖర్, సర్పంచులు గద్దం భారతి భాస్కరరావు, వేండ్ర వెంకట లీలాకృష్ణ, వెంకటేశ్వరరావు, గుండా రామకృష్ణ ఆర్థిక సహకారంతో నిత్యావసర వస్తువులు అందజేశారు.

In The Court Of The 1st Additional Civil Judge (Junior Division) Tanuku

O.S.No. 120/2018 in E.P.No. 45/2019

Between:

Plaintiff/DHR`s: Sarakadam Venkata Satya Surya narayana (Died) and others

And

Defendant/J.D.R`s: Sathi Venkata Satyanarayana Reddy (Died) and others

4th J.D.R:

Sathi Prasanth Rami Reddy, S/o Late. Venkata Satyanarayana Reddy, Residing at Door No. 4-25, Reddy Street, Attili, Attili Mandal.

పై నెంబరు గల E.P. లో Order 21 Rule 54(A) Sale Notice and Rule 66 Notice తీసుకొనకుండా 4th J.D.R అయిన Sathi Prasanth Rami Reddy Evade చేయుచున్నందున **ది. 13-3-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు** 4th J.D.R పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు తెలుపని యెడల పరోక్షమందు తీర్మానించబడి వేలం ఆర్డరు వేయుదురు.

D. RADHA, B.A.B.L.,

Tanuku — Advocate,

Dt. 03-03-2025 — Tanuku, W.G.Dt. (AP)

Ph; 222083

In The Court of The 1st Additional Civil Judge (Junior Division) Tanuku

E.P.No. 54/2021 in O.S.No. 128/2019

Between:

Plaintiff/DHR: Gadey Venkata Ratnam

And

Defendant/J.D.R:

Pachipulusu Ramalingeswara Rao
Satya Sri Durga Fancy Stores,
Near Venkateswara Theatre
by the side of Bangalore Iyengar Bakery,
Tanuku.

పై నెంబరు గల E.P. లో Order 21 Rule 54(A) Sale Notice and Rule 66 Notice JDR తీసుకొనకుండా Evade చేయుచున్నందున **ది. 13-3-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు** J.D.R పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు తెలుపని యెడల పరోక్షమందు తీర్మానించబడి వేలం ఆర్డరు వేయుదురు.

D. RADHA B.A.B.L.,

Tanuku — Advocate,

Dt. 03-03-2025 — Tanuku, W.G.Dt. (AP)

Ph; 222083

BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL, CHENNAI SOLE ARBITRATOR: SRI. M.MOHIDEEN PITCHAI, M.Sc., B.L., (District and Sessions Judge - Retd. Door No.323/157, First Floor, LinghiChetty Street, Parrys, Chennai-600001.) Arbitration Case No.3/RJY/2024

M/s. Shriram Finance Ltd,
Represented by its G.P.A. Holder
Mr. S. Subrahmanyeswara Rao .....**Claimant**

And

1) M/s. SAI SRI AUTO & FINANCE CONSULTANTS being represented by its Managing Partner, Mr.N.Udayakrishna, Office Address: Uppuramarao street, Besides Bharat Petroleum Bunk, Near Fire Station, ELURU, W.G.DIST, A.P.,
2) Mr. N.Udayakrishna, Office Address: Uppuramarao street, Besides Bharat Petroleum Bunk, Near Fire Station, ELURU, W.G.DIST, A.P.,
3) Mr. N.Udayakrishna, Resident of Sri Sai Balaji Enclave, Flat No.302, Opp. Ramesh Hospital, Mulujutla Vari Street, Power Pet, RR Peta, ELURU, W.G.DIST, A.P., (Presently Residing at) ...**Respondents**

NOTICE OF HEARING TO THE RESPONDENTS

Please take notice that the above named Claimant has filed the above Claim Petition against you for recovery of an amount of Rs. 3,42,11,600/- (Rupees Three Crores Fourty Two Lakhs Eleven thousand and Six Hundred Only).

You are directed to be present before the Sole Arbitrator on 06.03.2025 at 03.30 p.m. either in person or through a pleader without fail. Failing which, the matter will be decided in your absence.

Sri Kasturi Vijai Shailendra
Advocate for Claimant.

ఆయకట్టు ఛానల్ ప్రక్షాళన పనులు ప్రారంభం

పాలకొల్లు రూరల్ : మండలంలో దిగమర్రు పంటకాలువపై చిట్టవరం, చీమలకోడు ఆయకట్టు ఛానల్ ప్రక్షాళన పనులు సోమవారం మొదలయ్యాయి. ఈ పనులను పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షుడు పెనుమత్స రామభద్రరాజు, దిగమర్రు సాగునీటి సంఘం అధ్యక్షులు మాతా రత్నరాజు, టిడిపి మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్ ప్రారంభించారు.

దస్తావేజులు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా, పెంటపాడు మండలం, పరిమెళ్ళ గ్రామ కాపురస్తులైన కిలపర్తి సత్యవతి, భర్త: వీర్రాజు అను నేను నా యొక్క దస్తావేజులు (SRO పెంటపాడు) గణపవరం SBI సెంటర్లో జిరాక్స్ తీయించుకుని మా ఇంటికి వచ్చే మార్గ మధ్యలో ఒరిజినల్ దస్తావేజు నెంబర్లు 1) 1132/1986 ఒరిజినల్ దస్తావేజు మరియు జిరాక్స్ తో సహా కవర్లో పెట్టుకుని బండికి తగిలించి వెళ్లే మార్గ మధ్యలో ఎక్కడ పడిపోయిందో తెలియదు. ఎంత వెతికిన దొరకలేదు. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

కిలపర్తి సత్యవతి
భర్త : వీర్రాజు
పరిమెళ్ళ గ్రామం,
పెంటపాడు మండలం, ప.గో.జిల్లా
సెల్: 99633 64777

BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL, CHENNAI SOLE ARBITRATOR: SRI. M.MOHIDEEN PITCHAI, M.Sc., B.L., (District and Sessions Judge - Retd. Door No.323/157, First Floor, LinghiChetty Street, Parrys, Chennai-600001.) Arbitration Case No.2/RJY/2024

M/s. Shriram Finance Ltd,
Represented by its G.P.A. Holder Mr. S. Subrahmanyeswara Rao .....**Claimant**

And

1. M/s. RAJYALAKSHMI AUTO CONSULTANTS being represented by its Managing Partners, 1. Mr.Avutapalli Seetaiah, S/o Subba Rao, Dr.No.3-141, Peddireddy Somaraju Street, Satrampadu, ELURU-534007, W.G.DIST., A.P.,. 2. Smt. Avutapalli Nagamani, W/o Seetaiah, Dr.No.3-141, Peddireddy Somaraju Street, Satrampadu, ELURU-534007, W.G.DIST., A.P.
2. Mr.Avutapalli Seetaiah, S/o Subba Rao, Dr.No.3-141, Peddireddy Somaraju Street, Satrampadu, ELURU-534007, W.G.DIST., A.P.
3. Smt. Avutapalli Nagamani, W/o Seetaiah, Dr. No. 3-141, Peddireddy Somaraju Street, Satrampadu, ELURU - 534007, W.G.DIST., A.P. ...**Respondents**

NOTICE OF HEARING TO THE RESPONDENTS

Please take notice that the above named Claimant has filed the above Claim Petition against you for recovery of an amount of Rs. 8,77,59,163/- (Rupees Eight Crore Seventy Seven Lakhs and Fifty Nine thousand and one hundred Sixty Three Only).

You are directed to be present before the Sole Arbitrator on 06.03.2025 at 03.30 p.m. either in person or through a pleader without fail. Failing which, the matter will be decided in your absence.

Sri Kasturi Vijai Shailendra
Advocate for Claimant.

గ్రామపంచాయతీ కార్యాలయము, పిన్నమరెడ్డిపల్లి

టెండరు ప్రకటన తేది.03-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, పిన్నమరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 10-03-2025వ తేదీ ఉదయం 11.00 లకు పిన్నమరెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 2.00 లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	మంచినీటి సరఫరా నిర్వహణ	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	పారిశుద్ధ్యం-ప్రజారోగ్యం నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రిషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **శ్రీ జాల భూషణం**
సర్పంచ్, పిన్నమరెడ్డిపల్లి గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **శ్రీమతి కె. పుణ్యవతి**
గ్రామపంచాయితీ కార్యదర్శి, పిన్నమరెడ్డిపల్లి ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, పోతవరప్పాడు

టెండరు ప్రకటన తేది.03-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, పోతవరప్పాడు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 10-03-2025వ తేదీ ఉదయం 11.00 లకు పోతవరప్పాడు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 12.30 లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	మంచినీటి సరఫరా ట్యాంక్ ఆపరేటర్	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	పారిశుధ్య పనుల నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రిషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **శ్రీమతి తోటకూర సత్యవాణి**
సర్పంచ్, పోతవరప్పాడు గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **శ్రీ ఉమాకాంత్ అమిరినేని**
గ్రామపంచాయితీ కార్యదర్శి, పోతవరప్పాడు ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, నూగొండపల్లి

టెండరు ప్రకటన తేది.03-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, నూగొండపల్లి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 10-03-2025వ తేదీ మధ్యాహ్నం 2.00 లకు నూగొండపల్లి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4.00 లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	మంచినీటి సరఫరా ట్యాంక్ ఆపరేటర్	3	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	పారిశుధ్య పనుల నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రిషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **శ్రీమతి కందుల మల్లేశ్వరి**
సర్పంచ్, నూగొండపల్లి గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **శ్రీ ఉమాకాంత్ అమిరినేని**
గ్రామపంచాయితీ కార్యదర్శి, నూగొండపల్లి ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

ఆకివీడు నగర పంచాయితీ

ఆర్.ఓ.సి.నెం.77/2024/E1 తేది.04-03-2025

షార్టు టెండరు నోటీసు

ఆకివీడు నగర పంచాయితీ పరిధిలో షార్టు టెండరు నోటీసు నెం.10Akvd/General/2024-25/E1 లోని సాధారణ నిధుల నుండి 1 పని చేయుటకు అంచనా రూ.16.00 లక్షలకు గాను ఇ-ప్రొక్యూరు మెంట్ ద్వారా టెండర్లు తేది. 04-03-2025 నుండి 10-03-2025 వరకు జి.వో.యం.ఎస్.నెం.94 లేదా దాని పై ఇతర అనుబంధ జి.వో.ల ప్రకారం రిజిస్ట్రరు కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇ-ప్రొక్యూరు మెంట్ మార్కెట్ www.tender.apeprocurement.gov.in ద్వారా మున్సిపల్ కమీషనర్, ఆకివీడు నగర పంచాయితీ, పశ్చిమ గోదావరి జిల్లా, (ఫోన్/ఫ్యాక్/సెల్ నెం.08816-252646/ 9642564653) వారిని సంప్రదించగలరు.

సం/- మున్సిపల్ కమీషనర్,
ఆకివీడు నగర పంచాయితీ